క్లుప్తంగా

కార్మికుడికి ఆర్థిక సాయం



సాయం అందజేస్తున్న శ్వేత, తదితరులు

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో హమాలీ కార్మికునిగా పనిచేస్తున్న జంగాల వెంకన్నకు కంటికి గాయం కావటంతో వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబానికి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత శనివారం రూ.20 వేల ఆర్థికసాయం చేశారు. కార్పొరేటర్ కూరాకుల వలరాజు, మార్కెట్ కార్మిక విభాగాల ప్రతినిధులు కుమార్, సైదులు, యాదయ్య, అచ్యుతరావు, నారాయణ, వెంకన్న, అశోక్ ఉన్నారు.

గో వృషభ కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 7వ డివిజన్ టేకులపల్లిలోని శ్రీ వెంకటేశ్వర గోశాలలో శనివారం గోవృషభ కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గోశాల నిర్వాహకుడు ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నగరంలోని వివిధ కాలనీలకు చెందిన వందలాదిమందిభక్తులు పాల్గొన్నారు. ఆదివారం నుండి మూడు రోజులు పాటు అమావాస్య సందర్భంగా గోశాలలో గోత్రి వ్రతం పూజలు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

వైకుంఠరథం వితరణ



వైకుంఠరథాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన మద్దినేని కృష్ణయ్య తన తల్లిదండ్రులు మద్దినేని అప్పయ్య, నరసమ్మ జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠరథాన్ని శనివారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్యకు సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

అయ్యప్ప పడిపూజ

రఘునాథపాలెం: మండలంలోని శివాయిగూడెం పువ్వాడనగర్ శ్రీగిరిపర్వతం గుట్టపై శివాలయం ప్రాంగణంలో అర్చకులు హర్షవర్ధన శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అయ్యప్పస్వాముల మహాపడి పూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాంత్ర రామ్‌ప్రసాద్ గురుస్వామి సమక్షంలో హోమ గుండపూజలు చేశారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యసేవలు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఖమ్మం మామిళ్లగూడెం: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సంచార ఉచిత వైద్యసేవలు అందజేస్తున్నట్లు సొసైటీ రాష్ట్ర పరిశీలకులు సాదినేని జనార్దన్‌రావు, వైస్ చైర్మన్ ఆర్.రవీందర్‌రావు తెలిపారు. శనివారం ఖమ్మంలోని చర్చి కాంపౌండ్‌లోఉచిత వైద్య సేవలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మంతోపాటు కామేపల్లి మండలం తదితర గ్రామాల్లో వైద్య సేవలతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరినాథబాబు, నర్సు సింధుప్రియ, సంస్థ సభ్యులు ఉప్పలయ్య, ఎండి.గౌస్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

కామేపల్లి: కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి చందన, శిరీష కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ దూప్‌సింగ్, రాజు, శ్రీను, సూపర్‌వైజర్లు, ఏఎస్‌ఎంలు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	యానిమల్
వినోద	హాయ్‌నాన్న
సాయిరాం	కాలింగ్ సహస్ర
ఆదిత్య	యానిమల్
శ్రీనివాస	ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్

- ఖమ్మం గాంధీచౌక్



మహిళలకు పూలు అందజేస్తున్న ఉద్యోగులు



జీరో టికెట్ నమూనా ఆవిష్కరిస్తున్న కలెక్టర్



బస్సు వద్ద సెల్ఫీ దిగుతున్న ట్రాన్స్‌జెండర్లు

మురిసిన మహాలక్ష్మి

తొలి రోజు సంతోషంగా బస్సులెక్కిన మహిళలు

- ప్రభుత్వంపై ప్రశంసలు
- అతివలకు జీరో టికెట్ ఇచ్చిన కండక్టర్లు



నేలకొండపల్లి: బస్సులో ప్రయాణిస్తున్న మహిళలు



కూసుమంచి: పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంమామిళ్లగూడెం/నేలకొండపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారంటీల్లోని మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని కలెక్టర్ వి.పి.గౌతమ్ ఖమ్మం నూతన బస్టాండ్‌లో జెండా ఊపి ప్రారంభించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి ఆర్టీసీ పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సదుపాయాన్ని ప్రారంభించగా.. వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారంటీల్లో తమకు సంబంధించిన మహాలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. బస్సు ఎక్కిన తర్వాత కండెక్టర్లు ఇచ్చిన జీరో టికెట్‌ను చూపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. తొలి రోజు ఆర్టీసీ అధికారులు మహిళలకు పూలు, చాక్లెట్లు ఇచ్చి మహిళా ప్రయాణికులను ఆహ్వానించారు.

సోనియా, రేవంత్ చిత్రపటాలకు పాలాభిషేకం

కూసుమంచి: శనివారం నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించిన సందర్భంగా కూసుమంచిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్‌లను శాలువలతో సత్కరించారు. పలువురు మహిళలను బస్సులు ఎక్కించి వారికి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, నాయకులు ఎండీ హాఫీజుద్దీన్, జొన్నలగడ్డ రవికుమార్, వెంకటరెడ్డి, అహ్మద్‌ఆలీ, మంకెన వాసు, వినోద, వీరభద్రం, శరత్, రామారావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు వరం



ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉంది. ఖమ్మం నుండి సత్తుపల్లి ప్రయాణించేందుకు ఖమ్మం నూతన బస్టాండ్‌కు రాగా ఇక్కడ కండెక్టర్ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అని బస్సు ఎక్కించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం మహిళలకు వరంలాంటిది.

- కందుల లక్ష్మీ, ప్రయాణికురాలు

పథకం బాగుంది..



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం బాగుంది. బస్సుల్లో ప్రయాణం చేయాలంటే కొంత బారంగా ఉంది. కొత్త ప్రభుత్వం ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చి మహిళలకు కానుక ఇచ్చింది. ఉచితంగా బస్సులో ప్రయాణిస్తుండడం సంతోషంగా ఉంది. మహిళల కోసం ఇలాంటి పథకాలను మరిన్ని పెట్టాలని ఆశిస్తున్నాం.

- జానిబేగం, ప్రయాణికురాలు

ఏ ప్రభుత్వం ఆలోచన చేయలేదు



ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేసే పథకాన్ని ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఆలోచన చేయలేదు. కొత్త ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా అధికారంలోకి రాగానే మహిళల కోసం ఈ పథకం ప్రారంభించడం హర్షణీయం. మహిళల కోసం ఈ పథకాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు.

- నాగమణి, ప్రయాణికురాలు

ప్రభుత్వ నిర్ణయం భేష్..



మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయి చాలా బాగుంది. తొలి సారి టిక్కెట్ లేకుండా ప్రయాణించటం సంతోషం గా అనిపించింది. ప్రభుత్వ నిర్ణయం తో అనేక మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుంది.

- స్వరూప, మంద్రాజుపల్లి

పట్టలేని ఆనందంగా ఉంది



నేను ఖమ్మంలో ఇంటర్ చదువుతున్నా. ప్రతీ రోజు నేలకొండపల్లి నుంచి ఖమ్మం చార్జీలు వెచ్చించి ప్రయాణించాల్సి ఉంది. కానీ ప్రభుత్వం కల్పించిన అవకాశంతో నాకు చాలా ఉపయోగపడుతుంది. చార్జీల డబ్బులు చదువు కోసం వినియోగిస్తాను.

- ఆర్.నవనీతారెడ్డి, విద్యార్థిని, సింగారెడ్డిపాలెం

ఆర్థికంగా కొంత ఊరట



ప్రతీ మహిళలకు ఉచిత ప్రయాణం వలన ఆర్థికంగా కొంత ఊరట కలుగుతుంది. ముఖ్యంగా ప్రవేట్ ఉద్యోగాలు, ఇతర పనులు చేసుకునే వారికి ఆర్థిక ఇబ్బందులు కొంత మేరకు తగ్గుతాయి. ప్రభుత్వం మహిళలకు గుర్తింపు ఇచ్చింది.

- వెంకటలక్ష్మి, బైరవునిపల్లి

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న దివ్యాంగులు

నేలకొండపల్లి: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. సీఎం తొలి సంతకం దివ్యాంగురాలు రజనీకి ఉద్యోగం అందించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకంను నిర్వహించారు. తెలంగాణ దివ్యాంగుల జేఏసీ గౌరవ సలహాదారుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు మట్లాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు పీ.వీ.చలమయ్య, నాయకులు రామకృష్ణ, చిర్రా బిక్షం, నాగేశ్వరరావు, లక్ష్మి, పచ్చిపాల వెంకటేశ్వర్లు, బాలయ్య, సుజాత, పుల్లయ్య, నరేష్, మోహన్‌రావు, నాగలక్ష్మి దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన నాయకులు



ఖమ్మంవ్యవసాయం: తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మల్లేశం



కామేపల్లి: పొంగులేటికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆరెం రవి

ఖమ్మంవ్యవసాయం: నూతన ప్రభుత్వంలో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రిగా నియమితులైన తుమ్మల నాగేశ్వరరావును శనివారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షి మల్లేశం హైదరాబాద్‌లో కలిసి పండ్లగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

నేలకొండపల్లి: రాష్ట్ర జలవనరుల, సివిల్ సప్లయి శాఖ మంత్రి ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని తన చాంబర్‌లో రావెళ్ల కృష్ణారావు, మండల నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మండలం లోని సాగునీటి తదితర అంశాలను మంత్రికి వివరించారు. అనంతరం కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కామేపల్లి: ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, యువజన రాష్ట్ర నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్కను కెప్టెన్‌బంజర గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకుడు ఆరెం రవి శనివారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



కామేపల్లి: కనకయ్యతో గోపాల్‌రెడ్డి



నేలకొండపల్లి: ఉత్తమ్‌తో కృష్ణారావు

17న 'భలే మంచిరోజు' సంగీత విభావరి



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

ఖమ్మంగాంధీచౌక్: దివంగత గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని పురస్కరించుకొని సుదాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 17న సాయంత్రం 5:30 గంటలకు ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో 'భలే మంచిరోజు' సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ టి.వాసుదేవ్, శఠగోపం సుదర్శన్‌లు తెలిపారు. శనివారం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమానికి సంబంధించిన ఆత్మీయ ఆహ్వాన పత్రికను నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఘంటసాల వెంకటేశ్వరరావుతో పాటు ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, శత జయంతి వేదికగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సినీ సంగీత దర్శకులు సాలూరి వాసురావు ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్ అరుణ్‌కుమార్, కలెక్టర్ వీపీ గౌతమ్‌లు హాజరవుతున్నారన్నారు. కళాకారులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ ప్రతినిధులు విలీన రేఖ, మహ్మద్ జాన్ సాహెబ్ పంచాంగం విజయ సారథి, ఎస్వీ రమణలు పాల్గొన్నారు.

నేడు సినీ సంగీత విభావరి

ఘంటసాల జయంతిని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్వర మాధురి కల్చరల్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు ఆదిరాజు పురుషోత్తమ రావు, యస్.ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ ఖమ్మం తదితర ప్రాంతాలకు చెందిన గాయనీ గాయకులు ఆలపిస్తారని కళాకారులు, కళాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

క్యాంపు కార్యాలయం పరిశీలన



క్యాంపు కార్యాలయాన్ని పరిశీలిస్తున్న నాయకులు

కూసుమంచి: కూసుమంచిలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ కార్యాలయం మంత్రి పొంగులేటికి అధికారిక నివాసం కాబట్టి చేపట్టాల్సిన పనులను వారు పరిశీలించి ఆర్‌అండ్‌బీ అధికారులతో చర్చించారు. మార్పులపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, నాయకులు ఎండి.హఫీజుద్దీన్, పీర్యా నాయక్, రవికుమార్, వెంకటరెడ్డి, అహ్మద్‌ఆలీ, వాసు, లెనిన్, రామారావు, వినోద, వీరభద్రం, శరత్, బాసూనాయక్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించిన నాయకులు

పాలేరు నుండి ఎమ్మెల్యేగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొంది మంత్రిగా ప్రమాణస్వీకారం చేయటంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావటంపై శనివారం జీళ్లచెరువులోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు మొక్కులు చెల్లించారు. జీళ్లచెరువుకు చెందిన కాంగ్రెస్ నాయకులు పెండ్ర అంజయ్య ఆధ్వర్యంలో మెట్టుకో కొబ్బరికాయ కొట్టి ఈ మొక్కులు చెల్లించారు. అనంతరం ప్రత్యేక పూజలను నిర్వహించారు. టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మంత్రి పదవిపై హర్షం

నేలకొండపల్లి: రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా టీయుడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి పోలంపల్లి నాగేశ్వరరావు వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... నియోజకవర్గంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు మల్లెబోయిన ఉపేందర్, పెంటమళ్ల కోటయ్య, వడ్లమూడి వెంకటేశ్వర్లు, గిరి తదితరులు పాల్గొన్నారు.

'హార్వెస్ట్' వనమహోత్సవం



ఆడుకుంటున్న విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు శనివారం నగరంలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్‌కు వనమహోత్సవానికి వెళ్లినట్టు కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించామన్నారు. ప్రైమరీ హెచ్‌ఎం అరుణ దీప్తి సిబ్బంది పాల్గొన్నారు.

'అన్నం' ఆధ్వర్యంలో అంత్యక్రియలు

ఖమ్మం వైద్యవిభాగం: ముస్తాఫానగర్‌కు చెందిన గౌడబోయిన సత్యం మృతిచెందగా కుటుంబసభ్యులకు అంత్యక్రియలు నిర్వహించే స్థోమత లేకపోవడంతో అన్నంఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బల్లేపల్లిలోని వైకుంఠధామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చిన సోనియమ్మ

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



ఖమ్మంవన్‌టౌన్: కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో కేక్ తినిపించుకుంటున్న నాయకులు



తుమ్మల క్యాంపు ఆఫీస్‌లో..



ఖమ్మంరూరల్: సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



ఖమ్మంమామిళ్లగూడెం: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో..

ఖమ్మంవన్‌టౌన్: స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చిన దేవత సోనియమ్మ అని ఆమె పేరు తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, పార్టీ శ్రేణులతో కలిసి కేక్‌ను కట్‌చేశారు. అనంతరం ఆమె చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పుచ్చకాయల వీరభద్రం, నల్లమల వెంకటేశ్వరరావు, దొబ్బల సౌజన్య, వడ్డెబోయిన నర్సింహారావు, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, మలీదు వెంకటేశ్వర్లు, రఫీదాబేగం, పల్లెబోయిన భారతీచంద్రం,లకావత్ సైదులు, మిక్కిలినేని మంజుల, పాకాలపాటి విజయనిర్మల, దుద్దుకూరి వెంకటేశ్వర్లు,శేషగిరి, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి క్యాంపు ఆఫీస్‌లో...

రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి కేక్‌కట్ చేసి పార్టీ శ్రేణులకు అందించారు. మద్దినేని బేబి స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కొంగర జ్యోతిర్మయి, కీసర పద్మజారెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్, గుమ్మా రోశయ్య, మద్ది మల్లారెడ్డి, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల క్యాంపు ఆఫీస్‌లో..

వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు ఆఫీస్‌లో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, కార్పొరేటర్ కమర్తపు మురళీ, వెంకటేశ్వరరావులు కేక్‌కట్ చేసి పార్టీ శ్రేణులకు అందించారు. రఫీదాబేగం, చావా నారాయణరావు, మేకల మల్లిబాబు, ఆశ్రిఫ్, నల్లమల ఆనంద్, భిక్షపతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని నాయుడుపేట సర్కిల్‌లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు రామయ్య కేక్ కట్ చేసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉండపల్లి వెంకయ్య, వంగూరి రవి, పి.యాకోబు, ఏ.ఉపేందర్, వెంకటేశ్వర్లు, సైదులు, జే.రాంబాబు, పి.ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెం: మండలంలోని చింతగుర్తిలో ఎంపీటీసీ మాలోత్ లక్ష్మి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. సుదగాని గోపయ్య, కొత్తా కోమరయ్య, అలస్యం శ్రీను, వెంకటరమణ, కొండల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి: మండలంలోని జీళ్లచెరువులోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి కేకు కట్‌చేశారు.

ఖమ్మం మామిళ్లగూడెం: సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా నగరంలోని రాతిదర్వాజ ప్రాంతంలో 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా కంటివైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పాదిల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి అర్వపల్లి సుధాకర్, కోశాధికారి బుర్ర పుల్లారావు, సలీం, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యకారుల ఫోరం ఆధ్వర్యంలో నగరంలోని అమరుల స్థూపం వద్ద కేక్ కట్ చేశారు. రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు, ఫోరం జిల్లా కన్వీనర్ పద్మాచారి, గోపగాని శంకర్‌రావు, విద్యాసాగర్, పాలకుర్తి కృష్ణ, నాయకులు విజయకుమార్, రాంబాబునాయక్, శ్రీనివాస్ , మస్తాన్, రాజేందర్, యాకలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని 2వ డివిజన్ పాండురంగాపురంలో కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు కేక్ కట్ చేసి సంబురాలు చేశారు.

కామేపల్లి: మండలంలోని కొత్తలింగాల క్రాస్‌రోడ్డులో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మేకల మల్లిబాబుయాదవ్, ఏపూరి మహేందర్, దమ్మలపాటి సత్యానారాయణ, మాలోత్ సరిరాంనాయక్, నల్లమోతు లక్ష్మయ్య, సునీత, కోడెం సులోచన, గుజ్జర్లపూడి రాంబాబు, దేవండ్ల రామకృష్ణ, అప్పారావు,చల్లా మల్లయ్య, శ్రీను, వీరయ్య పాల్గొన్నారు.

ఖమ్మంగాంధీచౌక్: సోనియా గాంధీ జన్మదినం, జిల్లాకు ముగ్గురు మంత్రులు నియమించడంపై ఆనందం వ్యక్తం చేస్తూ శ్రీ స్తంభాద్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్వీట్లు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాస రావు, సభ్యులు కల్వకుంట్ల గోపాల్ రావు, సూరినేటి మల్లేశం, వెంకటేశ్వరరావు, నర్సింహారావు, దేవరశెట్టి రామారావు, నాగరాజు, పబ్బతి ప్రదీప్, సూర్యనారాయణ, నర్సింహాయాదవ్, సంపత్‌కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో వేర్వేరుగా కేక్ కట్ చేసి సంబురాలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ అశోక్, లక్ష్మయ్య, లింగయ్య, కిరణ్ పాల్గొన్నారు.